సాక్షి తిరుపతి

ఆదివారం । 16 । జూలై । 2023



27 నుంచి సైకాలజిస్టుల సదస్సు

తిరుచానూరులో ఈనెల 27, 28 తేదీలలో అంతర్జాతీయ స్థాయి సైకాలజిస్ట్స్ సదస్సు నిర్వహించనునున్నారు.

- 8లో



కిష్కిందకాండ పారాయణం

తిరుమలలో కిష్కిందకాండ పారాయణం ముగిసింది. లోకకల్యాణార్థం ఈపారాయణం చేసినట్టు ఈఓ తెలిపారు.

- 8లో

	గరిష్ఠం	కనిష్ఠం
తిరుపతి	36	26
చిత్తూరు	36	26
తిరుమల	31	22
గూడూరు	37	28
నగరి	37	27

నెలరాజా ఇటు చూడవా!



- ఎల్‌వీఎం3–ఎం4 ప్రయోగం విజయవంతం
- పూర్తయిన మొదటి ఘట్టం
- లూనార్‌ను ఆర్బిట్‌లోకి పంపడమే రెండో ఘట్టం
- ఆగస్టు 23న చంద్రుడిపై ల్యాండర్‌ని దించడమే ముందున్న లక్ష్యం
- అప్పుడే పూర్తిస్థాయి విజయం

భూమ్మీద జీవకోటికి చల్లని వెలుగునిచ్చే నెలరాజుతో జతకట్టాలని.. జాబిల్లిపై ఉన్న రహస్యాలు ఛేదించాలని.. 'మామ'గుట్టును విశ్వవ్యాప్తం చేయాలని.. ఉవ్విళ్లూరుతూ రివ్వున ఎగిరిపోయిన చంద్రయాన్–3 మిషన్ ప్రయోగ మొదటి ఘట్టం దిగ్విజయంగా పూర్తయింది. రాకెట్‌లో అమర్చిన పరికరాలు భూ స్థిర నిర్ణీత కక్ష్యలో ఆహ్లాదకర వాతావరణంలో విహరిస్తున్నాయి. తదుపరి రెండో ఘట్టంలో 17 రోజుల పాటు చంద్రుడివైపు పయనించి చంద్రుని కక్ష్యలోకి చేరనున్నాయి. ఆగస్టు 23న అసలుసిసలైన మూడో ఘట్టానికి తెరలేపనున్నాయి. చంద్రుడిపై ల్యాండర్‌ను సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన 4 గంటల తర్వాత రోవర్ బయటకొచ్చి తన పరిశోధన మొదలు పెట్టనుంది. ఈ రెండు ప్రక్రియలు పూర్తయితే ప్రపంచ పటంలో భారత్ శిఖరాగ్రాన నిలవనుంది.

\- సూళ్లూరుపేట



రోదశీలో చంద్రయాన్–3 మిషన్




చంద్రుడి కక్ష్యలో ల్యాండర్‌ను విడుదల చేస్తూ..




చంద్రుడి ఉపరితలంపై దించేందుకు మండిస్తూ..



ల్యాండర్ నుంచి బయటకు వస్తున్న రోవర్



చంద్రుడి ఉపరితలంపై పరిశోధనలు చేస్తున్న రోవర్



మొదటి దశ పూర్తయిందిలా..		కక్ష్య దూరాన్ని పెంచడమే రెండో ఘట్టం		చంద్రుడిపై ల్యాండర్‌ను దించడమే మూడో ఘట్టం	
	రాకెట్ బరువు 3,920 కిలోలు చంద్రయాన్‌లోని భాగాలు ప్రొపల్షన్ మాడ్యూల్, ల్యాండర్, రోవర్	ప్రొపల్షన్ మాడ్యూల్ బరువు 2,145	చంద్రుడివైపు ప్రయాణం 17 రోజులు	చంద్రుడిపై ల్యాండర్ దిగనున్న ప్రాంతం దక్షిణ ధ్రువం	రోవర్ పనిచేసే కాలం 14 రోజులు

శ్రీవారి ఆశీస్సులతో దేశవాళీ గోజాతుల అభివృద్ధి



సాహివాల్ దూడలను పరిశీలిస్తూ..

తిరుపతి రూరల్: దేశవాళీ గోజాతుల సంరక్షణ, అభివృద్ధి కోసం శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంతో కలిసి టీటీడీ చేపట్టిన ప్రాజెక్టు సత్ఫలితాలనిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి కొనియాడారు. శనివారం రాత్రి ఆయన తిరుపతిలోని ఎస్వీ గో సంరక్షణశాలను సందర్శించారు. పిండమార్పిడి ద్వారా ఇటీవల జన్మించిన ఆరు సాహివాల్ దూడలను పరిశీలించారు. గోశాలలో గో జాతుల వసతి కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

న్యూస్‌రీల్

జాబ్ మేళాలో 55 మందికి ఉద్యోగాలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

తిరుపతి అర్బన్: తిరుపతిలోని టీటీడీసీ ప్రాంగణంలో శనివారం డీఆర్‌డీఏతోపాటు సీడాప్ నేతృత్వంలో నిర్వహించిన జాబ్‌మేళాలో 55 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయి. డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఏడీ జ్యోతి నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పేడు మండలంలోని రాక్‌మాన్ కంపెనీ ప్రతినిధుల సమక్షంలో డీఆర్‌డీఏ జిల్లా జాబ్స్ మేనేజర్ సరితారెడ్డి, ఏపీఎం సుదర్శన్‌రాజు, డైరెక్టర్ ప్లేస్మెంట్ ట్రైనర్లు పి.దీప, ఎంఆర్.లోకేష్ సమక్షంలో నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆ మేరకు ఎంపికైన వారికి సోమవారం రాక్‌మాన్ కంపెనీకి రావాలని సూచించారు. విద్యార్హతను బట్టి ఉద్యోగ బాధ్యతలు అప్పగించనున్నారు. మరోవైపు ఇటీవల డీఆర్‌డీఏ నేతృత్వంలో బెంగళూరు నవగురుకుల్ సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ టాన్‌లైన్ పరీక్షలో ఎంపికన మహిళా యువతకు ఉద్యోగ ఆఫర్ లెటర్స్‌ను అందజేశారు.

శ్రీవారి దర్శనానికి 18 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు నిండాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు 71,472 మంది స్వామివారిని దర్శించుకోగా.. 31,980 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.77 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతుండగా.. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 18 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

'సహకార'ం.. మరింత బలోపేతం



మాట్లాడుతున్న డీసీసీబీ చైర్‌పర్సన్ రెడ్డెమ్మ

చిత్తూరు అగ్రికల్చర్: సహకార సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని డీసీసీబీ చైర్‌పర్సన్ మొగసాల రెడ్డెమ్మ తెలిపారు. శనివారం నగరంలోని డీసీసీబీ కార్యాలయంలో బ్యాంకు మహాజన సభ నిర్వహించారు. రెడ్డెమ్మ మాట్లాడుతూ సహకార సంఘాలకు విరివిగా రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ.3వేల కోట్ల వ్యాపారమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగా రూ.వెయ్యి కోట్ల డిపాజిట్ల సేకరణ, రూ.2వేల కోట్ల రుణాల పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. సహకార బ్యాంకుల ద్వారా రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం 2022–23 ఆర్థిక సంవత్సరం బ్యాంకు వార్షిక నివేదికను మహాజన సభ ఆమోదించింది. ఆదాయం రూ. 11.18 కోట్లు , డిపాజిట్లు రూ.857.15 కోట్లు, రుణాలు రూ. 1,563.91 కోట్లతో బ్యాంకు ప్రగతి పథంలో పయనించిందని చైర్‌పర్సన్ వెల్లడించారు. గత ఆర్థిక సంవత్సరానికి గాను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 6 శాతం డివిడెండ్‌ను ప్రకటించారు. సమావేశంలో బ్యాంకు సీఈఓ మనోహర్ గౌడ్, జిల్లా సహకార అధికారి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

ఆణివార ఆస్థానం రేపు

తిరుపతి కల్చరల్: స్థానిక గోవిందరాజస్వామి, కోదండరామస్వామి ఆలయాల్లో ఈనెల 17వ తేదీ సోమవారం ఆణివార ఆస్థానం జరగనుంది. గోవిందరాజస్వామి ఆలయంలో సాయంత్రం బంగారు వాకిలి వద్ద శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామివారిని వేంచేపు చేసి ఆస్థానం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నూతన వస్త్రాలను గోవిందరాజ స్వామి వారికి సమర్పిస్తారు.

నేడు యూపీఎస్సీ పరీక్షలు



మాట్లాడుతున్న డీఆర్వో కోదండరామిరెడ్డి

తిరుపతి అర్బన్: నగరంలో ఆదివారం యూపీఎస్సీ మెడికల్ కంబైన్డ్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు శనివారం డీఆర్వో కోదండరామిరెడ్డి తిరుపతి ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా కేంద్రంగా రెండు పరీక్షా కేంద్రాలలో 659 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల వింగ్ ఏ,బీలో పరీక్షలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. రెండు షెషన్స్‌లో పరీక్షలు ఉంటాయని ఆయన వివరించారు.

నేరస్తులకు శిక్ష పడాలి



మాట్లాడుతున్న ఏఎస్పీ వెంకటరావు

తిరుపతి క్రైం: నేరస్తులకు శిక్షపడేలా తగిన సాక్ష్యాధారాలతో పోలీసు అధికారులు కేసును ఛేదించాలని తిరుపతి జిల్లా అడ్మిన్ ఎస్పీ వెంకటరావు ఆదేశించారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో కోర్టు లైసెన్స్ ఆఫీసర్లు, కోర్టు కానిస్టేబుళ్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పాక్సో, ఎన్‌డీపీఎస్ కేసుల్లో ముద్దాయిలకు శిక్ష పడినప్పుడే ఈ తరహా నేరాలు తగ్గుతాయన్నారు.

నేతన్న నేస్తం విజయవంతం చేద్దాం



నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని సత్కరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

- ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోండి
- అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా పనిచేయండి
- వెంకటగిరిలో సీఎం పర్యటన ఏర్పాట్లపై మంత్రుల సమీక్ష



సీఎం సభాస్థలిని పరిశీలిస్తున్న రాష్ట్ర మంత్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు

సాక్షి, తిరుపతి: నేతన్న నేస్తం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు వరుసగా ఐదో విడత వైఎస్సార్ నేతన్న నేస్తం నగదును కంప్యూటర్ బటన్ నొక్కి జమ చేయనున్న నేపథ్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన ఏర్పాట్లపై మంత్రులు, వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా పార్టీ అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శనివారం జిల్లా అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో విడివిడిగా సమావేశమయ్యారు. అంతకుముందు ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాంతో కలిసి సభాస్థలి, హెలిప్యాడ్, రోడ్ షో నిర్వహణకు, బహిరంగ సభ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం పర్యటనకు సంబంధించి పగడ్బందీగా ఏర్పాట్లు చేపట్టేలా అధికారులకు విధులు కేటాయించామని కలెక్టర్ మంత్రులకు వివరించారు. స్టేజ్ ఏర్పాటు, బహిరంగ సభకు వచ్చిన ప్రజలకు తాగునీరు, అల్పాహారం, రవాణా, మెడికల్ క్యాంపు ఏర్పాటు, అంబులెన్స్, 108, ఫొటో గ్యాలరీ, బ్యాక్ డ్రాప్, ఎల్ఈడీ స్క్రీన్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు, కళాజాతా, పార్కింగ్ తదితర ఏర్పాట్లు పూర్తి సమన్వయంతో అధికారులు చేపట్టాలన్నారు. అధికారులందరూ బాధ్యతతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పెద్దిరెడ్డి ఆదేశించారు. గతంలో ఏవైనా ఏర్పాట్లు సరిలేకుంటే వాటిని సరిచేసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా తాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సమావేశానికి వచ్చే ప్రజలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ ఎం.గురుమూర్తి, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్సీలు మేరుగ మురళి, కళ్యాణ్ చక్రవర్తి, కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జేసీ డీకే బాలాజీ, డీఎంహెచ్ఓ శ్రీహరి, గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విజయం తథ్యం

వెంకటగిరి: వచ్చే ఎన్నికల్లో వెంకటగిరి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విజయం తథ్యమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. వెంకటగిరితో నేదురుమల్లి కుటుంబానికి దశాబ్దాల అనుబంధం ఉందని, నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి వెంకటగిరి ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రిగా, ఆయన సతీమణి రాజ్యలక్ష్మమ్మ మంత్రిగా పనిచేశారన్నారు. వారి కుమారుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి సీఎం వైఎస్ జగన్ అండదండలు పుష్కలంగా ఉన్నాయన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖ, తిరుపతి జిల్లా

సూచిక: బి2/116/2023 తేది : 14.07.2023

టెండర్ ప్రకటన (నోటిఫికేషన్)

2023-24 సంవత్సరమునకు జిల్లా యందలి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ విద్యార్థుల ఉపయోగార్థము ఆహార సరకులను (ఫుడ్ ప్రొవిజన్స్) సరఫరా చేయుటకు ఆసక్తి గల సంబంధిత వ్యాపారుల నుండి టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

టెండర్ ఫారము కొరకు 17.07.2023వ తేది నుండి 24.07.2023వ తేది వరకు రూ.2000/-లు చెల్లించి కార్యాలయం పనిదినములలో జిల్లా యస్.సి.సంక్షేమ మరియు సాధికారత అధికారి, తిరుపతి వారి కార్యాలయము నుండి పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్ ఫారము 24.07.2023న మధ్యాహ్నం 2.00గంటలలోపు పై కార్యాలయము నందు ఉంచబడిన టెండర్ బాక్స్ నందు వేయవలెను. తేది 24.07.2023న మధ్యాహ్నము 3.00గంటలకు శ్రీయుత సంయుక్త కలెక్టర్ మరియు జిల్లా కొనుగోలు కమిటీ డి.పి.సి.చైర్మన్ వారి (ఛాంబర్) కార్యాలయము నందు టెండర్స్ సీల్డ్ కవర్లు ఓపెన్ చేయడం జరుగుతుంది. పూర్తి వివరములకు కార్యాలయపు పనివేళలలో శ్రీయుత జిల్లా యస్.సి.సంక్షేమ మరియు సాధికారత అధికారి, తిరుపతి వారి కార్యాలయము నందు సంప్రదించగలరు. మొబైల్ నెం.8639459833

జాయింట్ కలెక్టర్ & చైర్మన్ వారి తరపున జిల్లా కొనుగోలు కమిటీ, తిరుపతి జిల్లా

పురపాలక సంఘ కార్యాలయం, వెంకటగిరి

ఆర్.ఓ.సి.నెం.522/2015/ఎ1 తేది:15.07.2023

బహిరంగ వేలం ప్రకటన

వెంకటగిరి పురపాలక సంఘమునకు సంబంధించిన చేపల చెరువులను 2023వ సంవత్సరమునకు సంబంధించి వేలం నిర్వహించవలసియున్నది. వెంకటగిరి పురపాలక సంఘ పరిధిలో 1) బొప్పాపురం చెరువు 2) ధర్మాపురం చెరువు మరియు 3) పోలిశెట్టిగుంట చేపల చెరువులలో చేపలు పట్టుకొను హక్కునకు వేలము పాట తేది: 22.07.2023న ఉదయం 11.30 గంటలకు వెంకటగిరి పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడును. సదరు వేలము పాటలో పాల్గొను పాటదారులు రూ.5,000/- లు చొప్పున ధరావత్తు చెల్లించి వేలము పాటలో పాల్గొన వలెను. ఇతర వివరములు కార్యాలయ పనివేళలలో తెలుసుకొనవచ్చును.

గమనిక: యస్.టి.మత్స్యకారులకు బహిరంగ వేలం పాట నుండి మినహాయింపు కలదు మరియు మద్దతు ధరకు తీసుకొనుటకు అంగీకరించినచో వారికి మంజూరు చేయబడును.

సం/- కమిషనరు,
వెంకటగిరి పురపాలక సంఘం

లోక కల్యాణార్థం కిష్కింధకాండ పారాయణం



పూర్ణాహుతి కార్యక్రమంలో ఈఓ ఏవీ ధర్మారెడ్డి

తిరుమల: లోక కల్యాణార్థం, సృష్టిలోని సకల జీవరాసులు ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమలలో 16 రోజుల పాటు నిర్వహించిన కిష్కింధకాండ పారాయణం శనివారం మహా పూర్ణాహుతితో ముగిసిందని టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. మహాపూర్ణాహుతి కార్యక్రమంలో ఈఓ దంపతులు పాల్గొన్నారు. తిరుమల ధర్మగిరి వేద విజ్ఞానపీఠం ప్రిన్సిపల్ కుప్పా శివసుబ్రమణ్య అవధాని ఆధ్వర్యంలో వసంత మండపంలో కిష్కింధకాండలోని శ్లోకాల పారాయణం, ధర్మగిరి వేద విజ్ఞానపీఠంలో జప-తర్పణ-హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ, ప్రపంచ మానవాళి సంక్షేమం కోసం ధర్మగిరి వేద విజ్ఞానపీఠంలో జూన్ 30 నుంచి జూలై 15వ తేదీ వరకు షోడశ దినాత్మక కిష్కింధకాండ పారాయణ దీక్ష నిర్వహించినట్లు తెలిపారు. సుందరకాండ పారాయణంతో ప్రారంభమైన రామాయణ పారాయణ మహా యజ్ఞం యుద్ధకాండ, బాలకాండ, అయోధ్యకాండ, అరణ్యకాండ, కిష్కింధకాండతో పూర్తయిందని చెప్పారు. రామాయణంలోని అన్ని కాండల్లోని శ్లోకాలు ఎస్వీబీసీలో రికార్డు రూపంలో భక్తులకు అందుబాటులో ఉన్నాయన్నారు.

ధర్మగిరి వేద విజ్ఞానపీఠంలో ..

ధర్మగిరి వేద విజ్ఞానపీఠంలోని ప్రార్థనా మందిరంలో లోక క్షేమం కోసం 16 రోజుల పాటు ఉపాసకులు అకుంఠిత దీక్ష, శ్రద్ధలతో శ్రీ సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీ రామ మూల మంత్రానుష్ఠానం 16 లక్షల సార్లు జపించారు. జపంలో పదవ వంతు ఆవు పాలతో తర్పణం, తర్పణంలో 10వ వంతు హోమాలు నిర్వహించారు. మహా పూర్ణాహుతి సందర్భంగా శనివారం సంకల్పం, హోమద్రవ్య పూజ, బలి ప్రదానం, ద్రవ్య సమర్పణ, వసోర్ధారా హోమం, మహా పూర్ణాహుతి నిర్వహించారు.

వసంత మండపంలో ..

అంతకుముందు తిరుమల వసంత మండపంలో కార్యక్రమం ప్రారంభంలో ధర్మగిరి వేద విజ్ఞానపీఠం ప్రిన్సిపల్ కుప్పాశివసుబ్రమణ్య అవధాని మాట్లాడారు. అనంతరం ఈఓ పారాయణ దీక్షలో పాల్గొన్న 32 మంది వేద పండితులకు శ్రీవారి ప్రసాదాలు బహూకరించారు. ఎస్వీబీసీ సీఈఓ షణ్ముఖ కుమార్, వీజీవో బాల్‌రెడ్డి, వేద పండితులు పాల్గొన్నారు.

అదుపు తప్పిన టెంపో

తిరుమల: మొదటి ఘాట్ రోడ్‌లో బ్రేక్ ఫెయిల్ కావడంతో టెంపో వాహనం అదుపుతప్పిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. అనంతపురానికి చెందిన భక్తులు శ్రీవారి దర్శనానంతరం టెంపోలో తిరుమలకు వచ్చి, తిరిగి అదే వాహనంలో తిరుమల నుంచి తిరుపతికి బయలుదేరారు. మొదటి ఘాట్‌రోడ్‌లో 15వ మలుపు వద్ద బ్రేక్ ఫెయిల్ కావడంతో టెంపో వాహనం అదుపుతప్పి పిట్టగోడను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎవ్వరికి ఎలాంటి గాయాలు కాలేదు.



ప్రమాదానికి గురైన టెంపో

SRI VENKATESWARA CO.OP. SUGAR FACTORY LTD.,

S.390, Gajulamandyam-517520, Renigunta Mandal, Tirupati Dist., A.P.
Cell No.:97045 14568

TENDER NOTICE

Sealed tenders are invited from licensed dealers for dispose of Scrap of S.V.Co.Op. Sugar Factory Ltd., Gajulamandyam.

1) Condemned Plant & Machinery, Scrap etc

Interested tenderers should purchase the Tender Documents by paying Rs. 1000/- through D.D. in favour of M/s S.V.Co.Op. Sugar Factory Ltd., Gajulamandyam.

Receipt of Applications from 16-07-2023 to 31-07-2023 upto 3.00 pm
Issue of Tender Schedules 16-07-2023 to 31-07-2023
Date of Receipt of Tenders 17-07-2023 to 31-07-2023 upto 3.00pm
Date of Opening of Tenders 31-07-2023 after 04.00 pm in Liquidator's Office, S.V.Co.Op. Sugar Factory Ltd., Gajulamandyam.

P.RAVI BABU, Divisional Co.Op. Officer / Liquidator.

SRI VENKATESWARA UNIVERSITY: TIRUPATI
TENDER NOTICE

Advt. No. D1/12124/Canteen Tenders/2023, Dt.15-07-2023

Sealed Tenders are invited from the Registered Catering Contractors and Hoteliers by the Registrar, Sri Venkateswara University, Tirupati, for running the **ANNAPURNA CANTEEN,** near Administration Building, S.V.U. Campus, Tirupati and **SAMPOORNA CANTEEN,** near Prakasam Building, S.V.U. Campus, Tirupati. The blank tender schedules will be issued on payment of Rs. 2000/- (Rupees Two thousand only) for canteen, by way of Bank Demand Draft, drawn in favour of the Registrar, S.V. University, Tirupati.

1.Last date for issue of Tender Schedules : Up to 5.00 P.M.on 28-07-2023
2.Last date for receipt of filled in Tenders Along with E.M.D. amount : Up to 3.00 P.M. on 11-08-2023
3 Date of opening of Tenders : (i) Technical Bid at 3.10 P.M.on 11-08-2023 (ii) Financial Bid at 3.30 P.M. on 11-08-2023.

For other details please contact the undersigned
Telephones: (1) 0877 2289414 (2) 0877 - 2289354 (3) 0877 2289382
Website: www//http. svuniversity. In

Sd/-O.MAHAMMAD HUSSAIN
Registrar

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మంగళం శాఖ, తిరుపతి, తిరుపతి జిల్లా

స్వాధీనత ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్ 2002 (2002లో చట్టం 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మంగళం శాఖ, 9-679, కరకంబాడి మెయిన్ రోడ్డు, మంగళం క్వార్టర్స్ ఎదురుగా, తిరుపతి, తిరుపతి జిల్లా** యొక్క అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు **తేది.17.04.2023** (పేపర్ ప్రచురణ తేది.05.05.2023 న జరిగింది) న డిమాండ్ నోటీసు జారీ చేయటమైనది.

ఋణగ్రహీతలు : 1) శ్రీమతి మేరుగు హేమ రాణి, భర్త. మేరుగు తులసీ రామ్ 2) శ్రీ మేరుగు తులసీ రామ్, తండ్రి. ఎమ్. వెంకటరత్నం

సహ-ఋణదారు / హామీదారు : లేటు మోచల చెంగల్‌రాయులు (అతను మరణించినందున అతని చట్టపరమైన వారసులు), వారిని నోటీసులో తెలియజేయబడిన **తేది.05.04.2023** నాటికి **రూ.21,80,007.73** పై (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ఎనభై వేల ఏడు రూపాయల డెబ్బై మూడు పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవల్సినదిగా కోరడమైనది.

ఋణగ్రహీతలు సదరు మొత్తమును తిరిగి చెల్లించక విఫలమైనందున సదరు రూల్స్ లోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో 8వ రూల్‌తో చదవబడే సదరు చట్టంలో సెక్షన్ 13(4) క్రింద దిగువ సంతకందారు తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.11.07.2023** న తేదీన స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయటమైనది.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **తేది.05.04.2023** నాటికి **రూ.21,80,007.73** పై (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ఎనభై వేల ఏడు రూపాయల డెబ్బై మూడు పైసలు మాత్రమే) నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 నందు సబ్-సెక్షన్ (8) నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

తిరుపతి జిల్లా, చంద్రగిరి సబ్-జిల్లా, చంద్రగిరి మండలం, ఆరేపల్లి రెవెన్యూ గ్రామం ఖాతాలు, నెం.71, ఆరేపల్లి గ్రామ పంచాయితీ, ముస్లిం వీధి రెసిడెన్షియల్ ఏరియా, సర్వే నెం.292/3 లో మొత్తం విస్తీర్ణం - 777 చ॥అ॥లు లేదా 86.33 చ॥గ॥లలోని గ్రౌండ్ ఫ్లోర్ విస్తీర్ణం - 660 చ॥అ॥లు, మొదటి అంతస్తు విస్తీర్ణం - 486 చ॥అ॥లు, రెండవ అంతస్తు విస్తీర్ణం - 486 చ॥అ॥లలో గల డి.నెం.3-70/ఏ తో ఉన్న నివాసయోగ్యమైన భూమి మరియు భవనం (గ్రౌండ్ ఫ్లోర్ + మొదటి అంతస్తు + రెండవ అంతస్తు) **శ్రీమతి మేరుగు హేమ రాణి గారికి** చెందినది.

హద్దులు : **తూర్పు** : వీధి, **పడమర** : వి. నూర్జహాన్ గారికి చెందిన ఇల్లు, **ఉత్తరం** : సి. జమీలా మరియు కె. కుర్షాన్ సాహెబ్ గార్లకు చెందిన ఇల్లు, **దక్షిణం** : మబ్బు లత గారికి చెందిన స్థలం.

తేది : 11.07.2023
ప్రదేశం : తిరుపతి

సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
తుమ్మలగుంట శాఖ, తిరుపతి, తిరుపతి జిల్లా

స్వాధీనత ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్ 2002 (2002లో చట్టం 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తుమ్మలగుంట శాఖ, ఎస్.వి.వెటర్నరీ యూనివర్శిటీ క్యాంపస్, తుమ్మలగుంట, తిరుపతి, తిరుపతి జిల్లా** యొక్క అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు **తేది.10.04.2023** న (పేపర్ ప్రచురణ తేది.05.05.2023 న జరిగింది) డిమాండ్ నోటీసు జారీ చేయటమైనది.

ఋణగ్రహీతలు : శ్రీమతి షేక్ గుల్జార్ బేగం, భర్త. లేటు షేక్ ఖాదర్ భాషా, శ్రీ షేక్ షఫీ (అతను మరణించినందున అతని చట్టపరమైన వారసులు), తండ్రి. లేటు షేక్ ఖాదర్ భాషా, శ్రీ షేక్ మనోజ్, తండ్రి. లేటు షేక్ ఖాదర్ భాషా

సహ-ఋణదారు / హామీదారు : శ్రీ వీరెంకు సత్యనారాయణ, తండ్రి. రంగారావు వారిని నోటీసులో తెలియజేయబడిన **తేది.04.04.2023** నాటికి **రూ.21,89,261.68** పై (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ఎనభై తొమ్మిది వేల రెండు వందల అరవై ఒక్క రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవల్సినదిగా కోరడమైనది.

ఋణగ్రహీతలు సదరు మొత్తమును తిరిగి చెల్లించక విఫలమైనందున సదరు రూల్స్ లోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో 8వ రూల్‌తో చదవబడే సదరు చట్టంలో సెక్షన్ 13(4) క్రింద దిగువ సంతకందారు తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.11.07.2023** న తేదీన స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయటమైనది.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **రూ.21,89,261.68** పై (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ఎనభై తొమ్మిది వేల రెండు వందల అరవై ఒక్క రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే) నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 నందు సబ్-సెక్షన్ (8) నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

తిరుపతి జిల్లా, రేణిగుంట సబ్-జిల్లా, రేణిగుంట మండలం, రేణిగుంట గ్రామ పంచాయితీ, తూకివాకం గ్రామ ఖాతాలో నెం.20, బుగ్గ వీధి రెసిడెన్షియల్ ఏరియా, కొత్త వార్డు నెం.12, నర్సార్ మెట్ట సర్వే నెం. 779 మరియు సబ్-డివిజన్ చేసిన తరువాత సర్వే నెం.779/1 లో మొత్తం విస్తీర్ణం - 1800 చ॥అ॥లు లేదా 200 చ॥గ॥లలోని ప్లింత్ ఏరియా 1050 చ॥అ॥లలో గల డి.నెం.12-635 తో ఉన్న నివాసయోగ్యమైన భూమి మరియు భవనం **షేక్ గుల్జార్ బేగం గారికి** చెందినది.

హద్దులు : **తూర్పు** : ఫార్మసీ రోడ్డు, **పడమర** : హరి యొక్క డి.నెం.12-662, **ఉత్తరం** : అబ్దుల్ రెహమాన్ యొక్క డి.నెం.12-638, **దక్షిణం** : ఎ. వసంతమ్మ యొక్క స్థలం.

తేది : 11.07.2023
ప్రదేశం : రేణిగుంట

సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

27 నుంచి అంతర్జాతీయ సైకాలజిస్టుల సదస్సు

తిరుపతి కల్చరల్: వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ సైకాలజిస్ట్స్ వారి ఆధ్వర్యంలో ఈనెల 27, 28 తేదీలలో రెండు రోజుల పాటు తిరుచానూరులోని పద్మశాలి భవన్‌లో అంతర్జాతీయ స్థాయి సైకాలజిస్ట్స్ సదస్సు, వర్క్‌షాపు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ బీజీ.రెడ్డి తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాత గాంచిన సైకాలజిస్ట్ శిక్షకుడు ప్రొఫెసర్ వేదగిరి గణేశన్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా డబ్ల్యూ సీవోపీ చీఫ్ ప్యాట్రన్ పీవీ.రామమూర్తి విచ్చేసి ప్రసంగిస్తారన్నారు. అలాగే ప్రొఫెసర్ డీరీశ్వర్ మిశ్రా హాజరై కీలక ఉపన్యాసం చేస్తారన్నారు. ఈ సదస్సుకు దేశవిదేశాల నుంచి ప్రాక్టీస్ సైకాలజిస్టులు, సైకాలజీ ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్లు హాజరు కానున్నారని తెలిపారు. ఈ సదస్సులో పాల్గొన దలచిన వారు ఈనెల 20వ తేదీ లోపు రీసెర్చ్ పేపర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. వివరాలకు 9573329039 ను సంప్రదించాలని ఆయన సూచించారు.